



సిఎం సభకు హాజరైన ప్రజలు

'అమూల్' ఆవిష్కరణలో..

చంద్రబాబుపై విమర్శల వర్షం

- బాబు హయాంలో జిల్లాకు చేసింది శూన్యం
- ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షలు
- చిత్తూరు చక్కెర కర్మాగార బకాయిలు క్లియర్
- 'జబ్బు'లతో వినతులు ఇచ్చిన అందరికీ 'డబ్బు'



ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

'ఎన్నడూ ప్రజాసంక్షేమం పట్టని చంద్రబాబు నాయుడు 34 ఏళ్లుగా ఎంఎల్ఎగా ఉన్న కుప్పంలో వృద్ధాప్యంలో ఇల్లుకట్టుకోవడం ఏంటి' అని జగన్మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కుప్పంలో తెలుగుదేశం జెండా కనుమరుగయ్యే పరిస్థితిలో ఉందని. 14 ఏండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాకు గుర్తిండిపోయే ఒక్క పని చేయలేదని విమర్శించారు. జగనన్న పాలవెల్లువలో భాగంగా విజయ డెయిరీ ప్రాంగణంలో అమూల్ సంస్థతో కలిసి శంకుస్థాపన చేశారు. చీలాపల్లిలో వెల్లూరు సిఎంసి మెడికల్ కాలేజీకి భూమిపూజ చేశారు. రూ.385 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పోలీసు పెరెడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రతిపక్ష నేత చంద్రబాబుపై విమర్శల వర్షం కురిపించారు. చంద్రబాబు హయాంలో సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి 54 సంస్థలు మూతబడేలా చేశారన్నారు. 2004 ఎన్నికల్లో ఓడిపోక పోయి ఉంటే వైద్యవిద్యా రంగాలను హోల్‌సేల్‌గా అమ్మేసేవాడన్నారు. అమూల్‌తో తమ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ఒల్ల రాష్ట్రంలో పాడి రైతులకు అక్షరాలా 4,243 కోట్ల అదనపు లబ్ది చేకూరిందన్నారు. చిత్తూరు జిల్లాకు బాబు చేసిన అన్యాయాలు కోకొల్లలన్నారు. వెన్నుపోటు వీరుడు, ప్యాకేజీ సూరీడు అని ఎద్దేవా చేశారు.

జగన్ చెప్పిన 'నీతి మాలిన రాజకీయ నాయకుడి కథ'

మనం తెరిపిస్తున్న చిత్తూరు డెయిరీ కథ ఎలాంటిదంటే... తాను పెట్టుకున్న డెయిరీ కోసం అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న ఓ మనిషి, సొంత లాభం కోసం.. కూతురిని ఇచ్చిన మామనైనా, సొంత లాభం కోసం సొంత జిల్లా రైతునైనా బలి పెట్టేస్తాడని చెప్పే ఒక మనీ మనిషి కథ ఇది. ఒక నీతి మాలిన రాజకీయ నాయకుడి కథ ఇది.

చిత్తూరులో ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షలు

ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు చిత్తూరు సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లగా చిత్తూరులో ఎన్ని సచివాలయాలు ఉంటే అన్నింటికీ రూ.50 లక్షల చొప్పున ఇస్తామని సిఎం ప్రకటించారు. కాపు భవనాన్ని మంజూరు చేశారు. 37 కిలోమీటర్లకు సంబంధించి రోడ్లను టేకప్ చేయాలన్నారు. చిత్తూరు చక్కెర కర్మాగారం ఉద్యోగులకు రూ.32 కోట్ల బకాయిలు క్లియర్ చేసినట్లు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణ దిశగా అడుగులు వేస్తామన్నారు. కలెక్టర్ సూచన మేరకు మరికొన్ని విద్యాసంస్థల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు.

జిల్లా అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు ఇవ్వాలి

చిత్తూరు నగర సమగ్రాభివృద్ధికి సిఎం వెయ్యి కోట్ల ప్యాకేజీని ప్రకటించాలని అభివృద్ధి వేదిక కన్వీనర్ చైతన్య, కోకన్వీనర్లు శ్రీనివాసమూర్తి, అజమతుల్లా, కేశవులురెడ్డి, కుమారవర్మ, మురళి, భాస్కర్‌రెడ్డి, న్యాయవాదులు దుద్ది రమణ, అజీజ్, ఆర్‌కె కుమార్, వి.సతీష్‌బాబు, కుమరేషన్, మున్నా, కాంజీవరం సురేంద్ర, ఆర్‌రమణరావు, దాసరి చంద్ర తదితరులు విజ్ఞప్తి చేవారు. నగరాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. అడవిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకొచ్చి తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. అపోలో ఆస్పత్రిలో సేవలు మెరుగుపరచి డాక్టర్లను, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. యూనివర్సిటీ, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీలను పునఃప్రారంభించాలన్నారు. 200 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరారు.

తిరుగు ప్రయాణంలో వినతులు స్వీకరణ

ఐరాల మండలం చంద్రయ్యగారిపల్లికి చెందిన అనూష శ్వాసకోశ వ్యాధి సమస్యతో ఉండడంతో సిఎంను కలిసారు. ఆమె చికిత్స నిమిత్తం మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో లక్ష రూపాయల చెక్కును అందించారు. చిత్తూరు పట్టణానికి చెందిన హుస్సేన్‌బాషా తన రెండు నెలల కుమారునికి గుండె సమస్య ఉందని విన్నవించారు. కలెక్టర్ చేతుల మీదుగా లక్ష చెక్కును అందించారు. పుంగనూరు బ్రాహ్మణవీధికి చెందిన విజయభాస్కర్ తనకు బ్లడ్ క్యాన్సర్ ఉందని చెప్పడంతో నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చికిత్స నిమిత్తం లక్ష రూపాయల చెక్కును అందించారు. వెదురుకుప్పం మండలం తిరుమలయ్యపల్లికి చెందిన నళిని తనకు కిడ్నీ డయాలసిస్‌తో బాధపడుతున్నాని విన్నవించుకోగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అయ్యే ఖర్చు భరిస్తామని, నెలనెలా పదివేలు పెన్షన్ ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. కెవిపల్లి మండలం నూత్నకాల్వకు చెందిన పి.సల్మాన్‌ఖాన్ యాక్సిడెంట్ కారణంగా ఇర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. లక్ష రూపాయల చెక్కును అందించారు.



భూమిపూజ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు

ముఖ్యమంత్రికి సాదర స్వాగతం, వీడ్కోలు



రేణిగుంట ఎయిర్‌పోర్టులో సిఎంకు స్వాగతం పలికిన పెద్దిరెడ్డి

ఒకరోజు పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు లభించింది. గుడిపాల మండలం చీలాపల్లి సిఎంసి ఆస్పత్రినందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా 3.30 గంటలకు రేణిగుంటకు బయల్దేరారు. సిఎంతో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉషశ్రీచరణ్, మంత్రులు ఆర్‌కె రోజా, సీదిరి అప్పలరాజు, ఎంపి రెడ్డెప్ప, జడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంఎల్‌సి భరత్, కలెక్టర్ సగిలి షణ్మోహన్, ఎస్‌పి వై.రిశాంత్‌రెడ్డి, ఎంఎల్‌ఎలు ఆరణి శ్రీనివాసులు, వెంకటేగౌడ, ఎంఎస్ బాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నవాజ్‌బాషా, చిత్తూరు మేయర్ అముద, సిఎంసి



వామపక్ష నేతల అరెస్ట్



గాంధీ విగ్రహం ఎదుట వామపక్షనేతలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సిఎం పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై నిరసన తెలుపుతామని వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐ నేతలు ప్రకటించారు. సిఎం పర్యటన ముందు రోజే సోమవారం నుండీ సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా నాగరాజులను పోలీసులు హౌస్ అరెస్టు చేసి కదల నివ్వకుండా చేశారు. పోలీసుల కళ్ళుగప్పి వామపక్ష నేతలు గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన తెలిపేందుకు మంగళవారం ఉదయం ప్రయత్నిస్తుండగా పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొచ్చి టుటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిఎం పర్యటన నేపథ్యంలో ఆందోళనలకు పిలుపునిచ్చారంటూ పోలీసులు వామపక్ష పార్టీల జిల్లా కార్యదర్శులకు సెక్షన్ 149 ప్రకారం నోటీసులు ఇచ్చారు. వామపక్ష నేతలను అరెస్టు చేయడం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగారాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలు స్పష్టంగా తెలిపాలన్నారు. మామిడి రైతుల సమస్యలు, రెవిన్యూ భూ వివాదాలు, స్కీమ్ వర్కర్ల సమస్యలు ఇతర సమస్యలపై ప్రజా ఫోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎం పర్యటన నేపథ్యంలో అదుపులోకి తీసుకున్న వామపక్ష పార్టీల జిల్లా కార్యదర్శులను మంగళవారం మధ్యాహ్నం సిఎం చిత్తూరు బహిరంగ సభ అనంతరం విడిచిపెట్టారు.



వినతులు స్వీకరిస్తున్న సిఎం

మండల విద్యాశాఖాధికారికి యుటిఎఫ్ సత్కారం



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి అర్బన్ మండల నూతన మండల విద్యాశాఖ అధికారి 1 గా పదవి బాధ్యతలు చేపట్టిన కె బాలాజీని మర్యాదపూర్వకంగా యుటిఎఫ్ జిల్లా నాయకత్వం తిరుపతి నగర శాఖ నాయకత్వం కలసి సత్కరించింది. కే బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివద్ధికి అందరి సహకారం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి ముత్యాల రెడ్డి జిల్లా నాయకులు దండు రామచంద్రయ్య, డి నిర్మల, బండి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

9న ఒబెరాయ్ గ్రూప్‌ఆఫ్ హోటల్స్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఈనెల 9న ఒబెరాయ్ గ్రూపు ఆఫ్ హొటల్స్ సంబంధించి కడప జిల్లా గండికోట నుండి వర్చువల్ విధానంలో తిరుపతి పట్టణంలోని ఏపీ టూరిజం శాఖ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ (పేరూరు – అలిపిరి రోడ్డు) దగ్గర సదరు హొటల్ కు కేటాయించబడిన స్థలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శిలా ఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు చేపడుతున్న ఏర్పాట్ల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి అధికారులతో సమీక్షించారు. మంగళవారం ఉదయం సదరు హొటల్ కు కేటాయించిన ప్రాంతంలో పర్యాటక శాఖ వారు జర్మన్ షెడ్ తదితర ఏర్పాట్లు చేయాలని, ఏపీ ఎస్పీడీసీఎల్ వారు నిరంతర విద్యుత్తు ఏర్పాటుతో జనరేటర్ ఏర్పాటు చేయాలని, ఫైబర్ నెట్ కనెక్టివిటీ అంశాలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, పర్యాటక కార్పొరేషన్ డివియం గిరిధర్, జిల్లా టూరిజం అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట రోటరీ క్లబ్ 2023 -24 కు సంబందించిన నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. స్థానిక అలవల ఐ హాస్పెటల్ మిద్దె పై ఉన్న పాల్ హార్పిస్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమం లో పి జి డి దొడ్ల భారత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షులుగా దశరథరెడ్డి, కార్యదర్శిగా వినయ్‌సాగర్, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిసిడి ముని గిరిష్, శ్యాంసుందర్ రావు, ఆరణి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు నెలల్లో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : నాలుగు నెలల్లో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తిచేసి పట్టణ ప్రజలకు అంకితం చేస్తామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి ఫ్లై ఓవర్ నిర్మాణంపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

శెట్టిపల్లిని అభివృద్ధి చేస్తాం : ఎంఎల్‌ఎ



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హతలు వుండి కొన్ని సర్టిఫికెట్లు లేవనే కారణంతో సంక్షేమ ఫలాలు అందుకోని వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుందని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తిరుపతి నగరంలో శెట్టిపల్లి, ఇందిరామైదానం, ఫిష్ మార్కెట్ వెనుకగల సచివాలయాల వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన క్యాంపులలో తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణ, తిరుపతి అర్బన్ తాసిల్దార్ వెంకటరమణాలు హాజరై సర్టిపికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు లక్షల ముప్పై ఐదు వేల కోట్ల రూపాయలను ప్రజా పథకాల ద్వారా అర్హులైన పేద ప్రజలకు అందించిన జగన్మోహన్ రెడ్డి, ప్రపంచంలోనే పేదవాళ్ల కోసం ఇంతగా ఖర్చుపెట్టిన నాయకుడు వేరెవరు లేరనేలా చరిత్ర సృష్టించారన్నారు. పదుల సంవత్సరాలుగా శెట్టిపల్లి గ్రామస్తులు పడుతున్నటువంటి ఇబ్బందులపై తాము అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తున్నామన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తెలుగు గంగ నీటిని శెట్టిపల్లి గ్రామానికి అందించే ప్రక్రియలో ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

విజయ డెయిరీని అమూల్‌కు ఇవ్వడం దారుణం : టిడిపి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: విజయడెయిరీని అమూల్ కంపెనీకి కట్టబెట్టడం దారుణమని టిడిపి తిరుపతి ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ విమర్శించారు. మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అమూల్ సంస్థకు ఏపీలో బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. ఆరువేల కోట్ల ఆస్తులను స్థానికంగా ఉండే డెయిరీలను కాదని ఉత్తరాది సంస్థకు కట్టబెడుతున్నారన్నారు. ఇప్పటికీ చిత్తూరులో శివశక్తి డెయిరీ పేరుతో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాడి రైతులను దోపిడీ చేస్తుంటే అమూల్ పేరుతో సీఎం జగన్ పెద్దకుట్రకు తెర తీశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రివర్యులు పనబాక లక్ష్మీ , పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ. తెలుగుదేశంరాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ పాల్గొన్నారు.



తిరుపతిలో ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు

నగరి కోర్టుకు హాజరైన నటి జీవిత

ఫైనాన్సియర్ హేమరాజు వేసిన చెక్‌బౌన్స్ కేసులో హాజరు



ప్రజాశక్తి- నగరి:

ప్రముఖ నటి, దర్శకురాలు జీవిత రాజశేఖర్ మంగళవారం నగరి కోర్టుకు హాజరయ్యారు. గరుడవేగ చిత్ర నిర్మాణంనకు గాను జరిగిన ఆర్థిక లావాదేవీల్లో నటి జీవిత అందించిన చెక్కులు బౌన్స్ అయిందంటూ నగరి నియోజకవర్గం విజయపురం మండలం, మహారాజపురంలోని సాయిశక్తి ఇంజనీరింగ్ కళాశాల యజమాని కోటీశ్వర్‌రాజు భార్య హేమరాజు నగరి కోర్టులో కేసు వేసిన సంగతి విధితమే. ఈ కేసు 19 నెలలకు పైగా నగరి కోర్టులో నడుస్తోంది. ఇందులో భాగంగా కేసు మంగళవారం కోర్టులో హియరింగ్‌కు రాగా నటి జీవితా రాజశేఖర్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఫైనాన్సియర్ హేమరాజు తరపున విచారించాల్సిన సాక్ష్యాలను విచారించారు. దీంతో ఆమె తరపు న్యాయవాదులు తమ వాదనను ముగించారు. తాను ఎలాంటి అప్పు తీసుకోలేదంటున్న నటి జీవిత రాజశేఖర్ తరపు సాక్ష్యాలను విచారించాల్సి ఉంది. కేసును జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ విష్ణువర్మ ఈ నెల 19వ తేదీకి వాయిదా వేశారు.

ముఖ్యమంత్రి జగనన్నకు ఈమెయిల్ చేద్దాం

ప్రజాశక్తి-క్యాంపస్

తిరుపతి జిల్లాలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ కోసం బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే ముఖ్యమంత్రి జగనన్నకి ఈమెయిల్ చేద్దాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల తిరుపతి జిల్లా జేఏసీ ఛైర్మన్ గండికోట నాగ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రప్రభుత్వ, యూనివర్సిటీ, ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటల్, తిరుమల తిరుపతి దేవస్థానం, సొసైటీలు, కార్పొరేషన్లు తదితర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తప్పకుండా ఇమెయిల్ కార్యక్రమం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తిరుపతి ఆర్‌ఐవోను తొలగించాలి

ప్రజాశక్తి- క్యాంపస్

బైరాగిపట్టెడలోని శ్రీగాయత్రీ జూనియర్ కాలేజ్ ఎదుట ఆ కాలేజ్‌ను మూసి వేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బండి చలపతి మాట్లాడుతూ భూపాల్ కాలేజ్ పేరుతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీగాయత్రీ జూనియర్ కాలేజ్ పేరుతో విద్యార్థులను, విద్యార్థుల తల్లదండ్రులు కు మాయ మాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకున్న తర్వాత ఫీజుల ఏమో వేలాది రూపాయలు వసూలు చేసుకొని కనీస వసతులు, సౌకర్యాలు లేకుండా కాలేజ్ ను నడుపుతున్నారని ఆరోపించారు. కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి సురేష్, నవీన్, వినయ్, హరి, సత్యం, చంద్ర నాయక్ పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా ఉంటా



ప్రజాశక్తి - గూడూరు : గూడూరు నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన ఓ మహిళను భర్త కిరాతకంగా నరికి చంపాడు. దీంతో పిల్లలు అనాథలుగా మారారు. ఆ అనాథ పిల్లలను తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి చొరవతో నారా లోకేష్ బాబును కలిసి వివరించారు. మహిళా శక్తితో లోకేష్ కార్యక్రమంలో నారా లోకేష్ బాబుని కలిసి చెన్నూరు గ్రామానికి చెందిన కొడకలి వెంకటలక్ష్మి అనే మహిళలను ఆమె భర్త కొడకలి శేకర్ అనే వ్యక్తి కత్తితోఅతి కిరాతకంగా నరికి చంపేశాడు వారికి ముగ్గురు పిల్లలు ఇప్పుడు ఆ పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. శేఖర్ అనే వ్యక్తి ని అరెస్టు చేశారు. కానీ బెయిల్ పై బయట తిరుగుతున్నాడని పిల్లలకు ప్రాణహాని గా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం నుండి సాయం అందిస్తామని, నిందితుడిని శిక్షిస్తామని చెప్పారు. ఇప్పటివరకు పిల్లలకు న్యాయం గాని ఆ నిందితుడికి శిక్ష గాని పడలేదని నారా లోకేష్ కి వివరించారు. స్పందించి సమస్య తెలుసుకున్న నారా లోకేష్ నిందితుడికి శిక్షపడేలాగా చేస్తామని అదే విధంగా పిల్లలకు చదువు విషయంలో తెలుగుదేశం పార్టీ పూర్తి బాధ్యత వహిస్తుందని హామీ ఇచ్చారు.భాదితులు లోకేష్ కు, సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియచేశారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను సద్వినియోగం చేసుకోండి



ప్రజాశక్తి-యాదమరి: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం యాదమరి మండలంలోని దాస రపల్లె సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మీ గ్రామానికి 104 ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ సంచార వాహనం వస్తుందని, దీని ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న జబ్బులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వారి ఇంటి ముంగిట ఉచిత వైద్యం అందించాలన ఉద్దేశంతోనే ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించిందని తెలిపారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మా ట్లాడుతూ 14 రకాల ల్యాబ్ టెస్టులు, 105 రకాల మందులు అవస రమైన జబ్బులకు ఉచితంగా అందిస్తామన్నారు. అలాగే పంచాయతీ పరిధిలోని గర్భిణులు ప్రతినెలా 104 వాహనం వద్దకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైన మందులు, మాత్రలు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బయోటెక్నాలజీపై అవగాహన



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ఎంజీఎం ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న బయోటెక్నాలజీపై ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కాలేజీ ద్వితీయ సంవత్సరం బయో టెక్నాలజీ విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ మయూర్ మాట్లాడుతూ వైద్య రంగంలో శాస్త్ర సాంకేతికత చాలా అవసరం అన్నారు. వైద్య సదుపాయాలను సమకూర్చుకోవడంతో సకాలం లో మనిషి ప్రాణాలను నిలబెట్టవచ్చని తెలిపారు. అనంతరం బయో టెక్నాలజీ లాబరేటరీని విద్యార్థులు సందర్శించారు.

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విద్యార్థులకు అవగాహన అయ్యేలా మెరుగైన విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ అన్నారు. నారాయణవనం మండలం సిద్దార్థ కళాశాలలో రెండు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమంలో నారాయణవరం, నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాలెం మండలాల నుండి సుమారు 153 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. మంగళవారం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో డీఈవో డాక్టర్ వి.శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను గుర్తుపెట్టుకుని తరగతి గదిలో సక్రమంగా సులభంగా బోధన చేయాలన్నారు. సమావేశంలో పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రఘురామయ్య, నారాయణవనం ఎంఈవో ప్రభాకర్‌రాజు, చెంగల్‌రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

రాజకీయంగా మాదిగలను గుర్తించాలి



ప్రజాశక్తి-గూడూరు: ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు పిలుపుమేరకు ఈనెల 26వ తేదీన గూడూరు పట్టణంలో డప్పు కళాకారులు, కార్యకర్తలతో కలిసి రెండో పట్టణంలోని కోర్టు సెంటర్ నుండి ఒకటో పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపడుతున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాసులు మాదిగ తెలియజేశారు. స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై అన్ని పార్టీలు స్పష్టత ఇవ్వాలని.. ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపులో మాదిగలను గుర్తించి సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27న జరగబోయే ర్యాలీకి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కడింపాటి పౌల్ మాదిగ, జిల్లా కార్యదర్శి వేల్పులు రవికుమార్ మాదిగ, టౌన్ అధ్యక్షులు కొండాపురం శ్రీనివాసులు మాదిగ, నాయకులు రత్నయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

'అల్లూరి'కి ఘననివాళి


చిత్తూరు అర్బన్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా స్థానిక జడ్పీ కార్యాలయంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డిలు అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ ఆదివాసీ జాతి గమనం ఉన్నంత కాలం గిరిజనుల గుండెల్లో 'అల్లూరి' సజీవంగా ఉంటారని అన్నారు. అల్లూరి సీతారామరాజు త్యాగం ఆదర్శనీయమని, తన జీవితాన్ని పణంగా పెట్టి స్వతంత్ర ఉద్యమాన్ని నడిపారని, భరతమాత బానిస సంకెళ్లు తెంచేందుకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. గిరిజనులు భూమి కోసం, భుక్తి కోసం చేసిన పోరాటంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

సోమల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళ వారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని అధ్యాపక బృందం, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని, బ్రిటీష్ పాలకులతో స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కళాశాల ప్రిన్సిపల్ గంగాధర నాయుడు కొనియాడారు. అనంతరం విద్యార్థులకు ఆయన అల్లూరి జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జయరాం, అధ్యాపకులు రవీంద్ర, గౌతమ్, రవీంద్రారెడ్డి, సుధా పాల్గొన్నారు.

పుంగనూరు: స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని పుంగనూరు నియోజకవర్గ క్షత్రియ సంఘం అధ్యక్షుడు భక్తవత్సల రాజు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో మంగళవారం నియోజకవర్గ క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా వారు కేక్ కట్ చేసి, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం రాజు, చిన్నబాబు, సతీష్ రాజు, నానబాల కుమార్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ రాజు, పట్టాభిరామరాజు తదితరులు పాల్గొన్నారు.


పుంగనూరు

ఓఆర్ఐ నూతన డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లుకు అభినందనలు



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఓరియంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నూతన డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పిసి వెంకటేశ్వర్లకు బోధన, బోధ నేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఓరియంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూ ట్‌ను స్థాపించడం జరిగిందని, ఎన్నో అన్నమాచార్య కీర్తనలను ఇక్కడ అనువదించినట్లు ఆచార్య పిసి వెంకటేశ్వర్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి ఓఆర్ఐ డైరెక్టర్ గా నియమించినందుకు వర్సిటీ ఉన్నతాధికారులకు, వర్సిటీ విసి ఆచార్య కే.రాజారెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య కె.జయచంద్రా రెడ్డి, అంజన్ బాబు, మధు, పి.ఆదిశేషయ్య , శ్రీహరి, దార్ల రఘురాములు, ఎమ్.సిద్దయ్య. పీ, లోకానందకుమార్, పి.పరమశివం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి జయంతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కాపు సంఘం నేత వంగవీటి మోహన్ రంగ 76వ జయంతిని మంగళవారం శ్రీకాళహస్తిలో నిర్వహించారు. స్థానిక పెళ్లిమండపం వద్ద వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా కాపు సంఘం నేతలు ప్రతిన చేశారు. శ్రీకాళహస్తిలో వంగవీటి మోహన్ రంగ విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. కాపులంతా ఏకతాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోలా ఆనంద్, అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, పూల కష్ణమూర్తి, ఉప్పు క్రిష్ణయ్య, స్వర్ణమూర్తి, మందల బాలాజీ, ప్రభాకర్, బుల్లెట్ జయశ్యామ్, చింతామణి పాండు, ముగరాల గణేష్, కంఠా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



సహకార రంగ డెయిరీ ఆస్తుల ధారాదత్తం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అధికారంలోకి వచ్చిన వెంటనే సహకార రంగ డెయిరీలను, ఫ్యాక్టరీలను ప్రారంభిస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రంలోని డెయిరీలను దెబ్బతీసే విధంగా గుజరాత్ కు చెందిన అమూల్ ను తీసుకొచ్చి ఆ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఎద్దేవా చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్ కంపెనీకి రెడ్ కార్పెట్ పరుస్తూ 650 కోట్ల ఆస్తులను, 33 ఎకరాలను అమూల్ కు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో దంపూర్ భాస్కర్ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, వూకా విజయ్ కుమార్, చేజర్ల మనోహరాచారి, సింగంశెట్టి సుబ్బరామయ్య, ముని రామయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రావెల్ స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీలో గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వే ట్రైనింగ్ అకాడమీ నిర్మాణానికి కేటాయించిన భూమిలో స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు అక్రమంగా గ్రావెల్ తరలిస్తూ కోట్లు వెనకేశారని, వెంటనే గ్రావెల్ అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి గ్రావెల్ తరలించిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అధికారులు స్పందించి గ్రావెల్ అక్రమ రవాణా సూత్రధారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



అక్కగారిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం



ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని అక్కగారిపేట గ్రామంలో మంగళవారం జడ్పీటీసీ ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గజమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో పెళ్లకూరు మండలం ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు రమణారెడ్డి, అట్ల కృష్ణయ్య, రఘు నాయుడు పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి వితరణ



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని బనకందొడ్డి గ్రామంలో విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంగళవారం స్థానిక శివాలయంలో ఉచిత విద్యాసామాగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తన వంతు సాయంగా సుమారు రూ.90 వేల విద్యాసామాగ్రిని 101 మంది విద్యార్థులకు అందజేసి, వారి చేత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పరిసర ప్రాంత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెత్త డబ్బాల...




ప్రజాశక్తి-యాదమరి: స్థానిక హైస్కూల్‌కు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు చెత్త డబ్బాల వితరణ చేశారు. మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వారు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో యాదమరి పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం వెంకటరమణ, రఘు వంశీ, లక్ష్మీ సాగర్, అవినాష్, ఉపేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ నిరంజన్‌కు సన్మానం



ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాయలపేట ప్రభుత్వ వైద్యాధికారి నిరంజన్ కుమార్‌ను వైసీపీ మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుహెబ్ మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సత్కరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి బదిలీ అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సుహెబ్ పాల్గొని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి మౌనిక, ఎంపీటీసీ సరస్వతి గురునాథ్ రెడ్డి, వార్డు మెంబర్ ఇమామ్ వలి, జాఫర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం



ప్రజాశక్తి-సోమల: మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రెండు గంటలసేపు కందూరు, సోమల, పెద్ద ఉప్పరపల్లి, నంజంపేట ప్రాంతాలలో కురిసిన భారీ వర్షం కారణంగా రోడ్లపై వర్షపు నీరు వంకలను తలపించింది. వేరుశనగ విత్తనాలు పొలాలలో వేసేందుకు అదునుగా వర్షం కురిసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు పదునుల వర్షం కురిసి ఉండవచ్చునని రైతులు తెలిపారు.

మృత్యువులోనూ వీడని బంధం

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి



ప్రజాశక్తి-వెదురుకుప్పం: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని మాంబేడు పంచాయతీ, కసవననూరు దగ్గర తిరుపతి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొనడంతో మంగళవారం మండలంలోని బలిజ మొండివెంగనపల్లెకు చెందిన పోటుగారి బాబు(45), భార్య హేమలత (39) తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వీరిని స్థానికుల సహాయంతో 108 వాహనంలో తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించినట్లు బంధువులు తెలిపారు. వీరు చాలా ఏళ్ల క్రితం తిరుపతిలో స్థిరపడ్డారు. మతుడు టీటీడీ ఉద్యోగి. భార్యాభర్తలు ద్విచక్ర వాహనంలో పుత్తూరులోని అత్తగారి ఇంటికి వెళ్లి సొంత గ్రామమైన బలిజ మొండి వెంగనపల్లిలో దైవకార్యానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాలకు తిరుపతిలోని రుయాలో పోస్టు మార్టం నిర్వహించి వైద్యులు బంధువులకు అప్పగించారు. మృతులకు బి.టెక్ చదువుతున్న ఇద్దరు కుమారులు దినేష్, మోహన్ ఉన్నారు. వీరి మృతితో ఇటు సొంత గ్రామంలోను, అటు తిరుపతిలోని జీవకోనలో విషాదఛాయలు అలుముకున్నాయి. బుధవారం తిరుపతిలోని జీవకోనలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు బంధువులు చెప్పారు. పీసీసీ మెంబరు పోటుగారి భాస్కర్ సహాయ చర్యల్లో ముందుండి చేశారు.

వైభవంగా సుదర్శన హోమం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలో కొలువైన లక్ష్మీనారాయణ స్వామి ప్రధానాలయంలో 18వ రోజు వైభవంగా సుదర్శన హోమం పూజలు నిర్వహించారు. మంగళవారం మొదటగా స్వామి, అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేసి అనంతరం శాత్తు మురై ఆరాధన చేశారు. ప్రధాన ఆలయ ఆస్థాన మండపంలో 49 రోజులపాటు సుదర్శన హోమంలో భాగంగా అర్చకులు విష్ణుస్వామి, గోవింద స్వామి, శేషాద్రి స్వామి, ద్వివేది ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ హోమం చేశారు. చివరగా స్వామి, అమ్మ వార్లకు ఏకాంతసేవ పూజలు చేసి ముగించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నల్లా వెంకటేష్ రెడ్డి, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో కన్యకా పరమేశ్వరి



ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు గ్రామంలోని బజారు వీధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారి మూల విగ్రహానికి, అమ్మవారి ఆలయ అంతర్భాగంలో 500 మందికి పైగా మహిళలు పాల్గొని 516 పట్టు చీరలతో ప్రత్యేక అలంకరణలు చేసి సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించి అన్నదానం చేశారు. ఆషాఢ మాసం ప్రారంభం నుంచి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గుజరాత్ సేవలో జగనన్న బిజీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తనపై ఉన్న కేసుల నుండి రక్షించాలని మోడీని ప్రసన్నం చేసుకోవడానికి గుజరాత్ సేవలో జగనన్న బిజీగా ఉన్నారని వన్నెకుల క్షత్రియ సాధికార సమితి సభ్యులు మిన్నల్ రవి మంగళవారం ఆరోపించారు. గంగవరం పోర్టుతో మొదలైన తన గుజరాత్ సేవా పరంపరను జగనన్న కొనసాగిస్తూ కష్ణపట్నం పోర్టు, సహకార పాల డెయిరీలు, పారిశ్రామిక వాడలు, ఐటీ సెజ్‌లను గుజరాతీ వ్యాపార వర్గాలకు కారుచౌకగా అప్పగిస్తూ తనపై ఉన్న కేసుల నుండి విముక్తి ప్రసాదించమని మోడీ అమిత్ షాల వద్ద మోకరిల్లుతున్నారని విమర్శించారు. అమూల్ డెయిరీ రాకను దక్షిణాదిలో ఏ రాష్ట్రమూ అంగీకరించకపోయినా ఒక్క ఏపీలో మాత్రమే రెడ్ కార్పెట్ పరచడం ఇందుకు ఉదాహరణ అన్నారు. డాక్టర్ ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష


ఎస్ఆర్ పురం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం అని మండల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం కటికపల్లె పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వాటర్ షెడ్ ఛైర్మన్ గుణశేఖర్ నాయుడు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే వైసీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మకమైన మార్పులతో పారదర్శక పాలనకు నాంది పలికారు. అర్హత ఉండి ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ అధికారులు మీ ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువపత్రాలను అందించారు. పిల్లిగుండ్లపల్లి మాజీ వాటర్ షెడ్ ఛైర్మన్ గుణశేఖర్ నాయుడు మండల అధికారులను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, తహశీల్దార్ లోకనాథ్ పిళ్లై, ఎంపీడీవో కృష్ణయ్య, జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమల: మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జయశంకర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ధ్రువపత్రాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా 425 మంది పలు రకాల ధ్రువపత్రాలకు రిజిస్ట్రేషన్ చేసుకోగా 412 ధ్రువపత్రాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పలమనేరు: ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం చూపించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వినూత్న కార్యక్రమమే జగనన్న సురక్ష అని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఘంటావూరు వార్డుసచివా లయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించి, సంబంధిత వార్డు కౌన్సిల్ సభ్యుల చేతుల మీదుగా వార్డు ప్రజలకు ఉచితంగా 151 మందికి సర్టిఫికెట్స్ జారీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ కిరణ్ కుమార్, మునిసిపల్ మేనేజరు ఖాదర్ మొహిద్దీన్, రెవెన్యూ ఆఫీసర్ టి.రవి రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీరు రూపేష్, వార్డు సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

యాదమరి: దేశంలో ఎక్కడా జరగని విధంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమే జగనన్న సురక్ష అని మండల స్పెషల్ ఆఫీసర్ భోగారెడ్డి తెలిపారు. మంగళవారం మండలం లోని జంగాలపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగాలపల్లి సర్పంచ్ రమేష్‌బాబు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, పంచాయతీ కార్యదర్శి సుకుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బెలుపల్లి పంచాయతీలో సర్పంచ్ విసి వెంకటేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేష్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.


సోమల

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NAGARI
I.A. NO. 104 / 2021
Original Suit. NO. 16 / 2018
BETWEEN:-
Sri K. SELVARAJ ..... Petitioner/Plaintiff
And:-
Sri. P. MURALI PRASAD .....Respondent/Defendant
To
Sri. P. MURALI PRASAD,
S/o Late. Sri. Pannuru Krishnama Achari,
residing at Door No: 4-178, Thalari Street,
Nagari Town & Mandalam,
Chittoor District. Andhra Pradesh.
The Petitioner herein have filed petition for Final Decree against The Respondent/ Defendant in the above matter if you have got any objection you may appear before this Court at 10.30 a.m on 21-07-2023. either in person or through an Advocate and file your objections if you fail to do so, the matter will be decided exparte.
M. MANIVASAKAM, B.A., B.L.,
ADVOCATE, NAGARI.
Cell No. 9440081447

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL NO.1 AT TIRUVALLUR
M.C.P. No. 37 OF 2023
1. Mrs. MEENA PERISETLA
2. Mrs. VASANTHA ..... Petitioners
Vs
1. Mr. Kathavarayan Saravanan,
2. The Manager,
United India Insurance Company Ltd., ...Respondent
To
1. Mr. Kathavarayan Saravanan,
S/o Kathavarayan,
Door No: 27-981,
Telephone Colony,
Chittoor Urban, Chittoor District.
Andhra Pradesh- 517 061 ....1st Respondent
Notice
Please take notice that your vehicle lorry bearing Reg. No. AP-02-U-9288 occurres to RTA on 12-01-2023. The above claim petition posted on 12-07-2023 for your appearance. Hence, you or your authorized advocate are therefore required to appear before the above Hon'ble court on 12.07.2023 at 10.30 A.M and file your objection if any, failing which the matter will be decided exparte.
V.S. VELU, B.A., B.L.,
Counsel for Petitioners,
THIRUVALLUR